# ప్రొఫెసర్ కల్నల్ విసి అల్లం అప్పారావు స్వాతంత్ర దినోత్సవ ఉపన్యాసం
# ఆగష్టు 15, 2010

ఈ జాతీయ పర్వదినాన మీ అందరికి నా శుభాకాంక్షలు విద్యార్థులకు శుభాశిస్సులు ఆత్మ సౌందర్యానికి ప్రతికలు అయిన శ్రీకాకుళం నుండి ప్రకాశం దాకా గల ఎనిమిది జిల్లాల జె.ఎన్.టి.యు.కె విశ్వవిద్యాలతలకు, రిజిస్ట్రార్, డైరక్టర్స్, ప్రిన్సిపాల్స్ హెడ్స్ మరియు భోధనా భోదనేతర ఉపధ్యాయ సంఘ ప్రసిడెంట్ మరియు సెక్రటరీ లకు లేడిస్ ఎండ్ జెన్‌టిల్‌మెన్ ఈ రోజు మన త్రీవర్ణ పతాకం నకు వందనములు అర్పించుటకు గర్వంగా ఉంది. ఒక్క సారి మనకు స్వాతంత్రం తెచ్చుటకు జీవితాలు అర్పించిన మహనీయుల త్యాగాలను గుర్తుకు తెచ్చుకుందాం.

ఈ శుభసందర్భంలో భావిభారతంను నిర్మించుటకు కృషిచేసిన మన భారతీయ పౌరులు అందరిని అభినందించుటకు మీరు నాతో చేయి కలపండి. జాతీయ సమైక్యతా సమానత్వం అభివృద్ధి కోరకు తమ ప్రాణాలను బలి చేసిన వీర సైనికుల మరియు దేశ భక్తుల జ్ఞాపకాలను గుర్తుచేసుకోని మన శిరస్సు వంచి పాదాభివందనం చేద్దాం. ఆగష్టు 15, 1947 నుండి ఇండియా జాతి పిత మహత్మాగాంధి ఆశయాలకు ఆదర్శాలకు అనుగణంగా తన ప్రయాణం కొనసాగించుచున్నది. కాని గాంధిజీ కలలు కన్న నిజమైన స్వరాజ్యం భారతదేశం నుండి పేదరికంను పూర్తిగా నిర్మూలించినపుడే సాధ్యపడును దీనికై మనం ఏమి కోరుకుందాం అంటే

1. బౌగోళికంగా ఎన్ని ఆటంకాలు ఉన్నా ఇండియా ఐకమత్యంగా ఉండాలి.
2. జాతి, కుల, లింగ నిర్ధారణల ద్వారా ఇండియా విభజించబడకూడదు.
3. ప్రతి భారతీయ పౌరుని లోను సృజనాత్మకత స్వేఛ్ఛా స్వతంత్రం అభివృద్ధి చెందాలి.
4. ప్రణాళిక బద్ధంగా బీద బలహీన వర్గాల అభివృద్ధి జరగాలి. అంగవైకల్యం మొదలైన లోపాలు ఉన్నా వికలాంగుల అభివృద్ధికి ప్రతీ ఒక్కరు తమ సేవలు అందించాలి.
5. ఏ ఒక్క వ్యక్తి లేదా కులం అభివృద్ధి చెందు విధానంలో వెనుకబడ కూడదు.
6. ప్రతీ ఒక్క భారతీయుడు ఆత్మ అభిమానంతో శాంతి తనమీద తనకు నమ్మకంతో తన జీవితాన్ని కోనసాగించాలి. భారతీయుడునని చెప్పుటకు గర్వపడాలి.
7. పొరుగు దేశాల వారితో శాంతి సామరస్యంతో ఇండియా మెలుగుతూ ఉండాలి.
8. ప్రపంచంలో వివిధ దేశాల అభివృద్ధి భారత్ తన వంతు సహకారాన్ని అందించాలి.

జాతీయ ఉద్యమం నుంచి భారత అభివృద్ధికి కావలసిన లక్షణాలను అన్ని పుణికి పుచ్చుకుంది. వాటిని మనం అర్ధం చేసుకున్నాం. ఈ 'విజన్' ను వాస్తవరూపం దాల్చడానికి కావలసిన పథకాలను, పాలసీలను మనం స్వయం కృషితో సాధించాం. చివరకు మనం సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి సాదించాం. ఈ రోజు సాధించిన ప్రగతి మనం ఏ విధమైన అనుమానాలు లేకుండా సరైన దిశలో వెళ్తున్నాం అనే భావన కల్గజేస్తుంది. కొన్ని నిర్ణయాలు తీసుకోవడం మనం వెనుకబడి ఉన్నాం. కొన్ని విషయాలలో విజయం సాధించాం. సాధారణ మానవుని అభివృద్ధికి మనకు ఉన్న చిత్త సుద్ధిని శంకించవలసిన అవసరం లేదు. మనం ఇంతవరకు సాధించిన దానికి తృప్తి చెందకుండా ఇంకా సాధించిన దాని కొరకు నిరంతరం శ్రమించాలి. పేదరికం నిరక్షరాస్యత మరియు వ్యాదులు నివారించుటకు మనం ప్రారంబించిన యుద్ధంలో మనం ఒక అడుగు ముందుకు వేసాం. కాని మనం విజయం సాధించామని చెప్పగలమా. జనభా నియంత్రణకు సంబంధించి మనం తీసుకున్న నిర్ణయాలు మనకు తృప్తి నిచ్చాయా.

మనకు స్వాతంత్రం వచ్చి ఇన్ని సంవత్సారాలు అయినా అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న పేదరికాన్ని నిర్మూలించడంలోను, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం లోను, దేశంలోని కొన్ని ప్రాంతాల వెనుకబాటు తనాన్ని నిర్మూలించడం లోను ఎందుకు సఫలికృతులం కాలేకపోతున్నాం. మనం సాధించిన ప్రగతిని నేను తక్కువ చేయడం లేదు గాని మనం సాధించాల్సిన ప్రగతికి మిమ్మల్ని ప్రేరేపించుచున్నాను. నేను మిమ్మల్ని నిరుత్సాహ పరచడం లేదు ఉత్సాహంతో ముందుకు తీసుకువెళు చున్నాను. నేను మిమ్మల్ని నిరుత్సాహ పరచడం లేదు ఉత్సాహంతో ముందుకు తీసుకువెళుచున్నాను. నేను మిమ్మల్ని నిరుత్సాహ పరచడం లేదు ఉత్సాహంతో ముందుకు తీసుకువెళుచున్నాను. మనకు స్వాతంత్ర్యం వచ్చిన నుండి జరుగుతున్న అభివృద్ధి విధానము మన కార్మికుల,రైతుల పరిజ్ఞానం పెంచింది. ఇది వారిని నైపుణ్యం గల వారిగా శక్తివంతులుగా చేసింది మరియు మన వ్యాపార మార్గాలకు తిరుగులేకుండా చేసింది. ఈ కార్మికులు మరియు రైతుల సృజనాత్మకత మన ఆర్ధిక వ్యవస్థను బలోపేతం ఆయ్యేలా చేసింది. మన కరెన్సి విలువ చరిత్రాత్మికముగా పెరిగింది. దీని ద్వారా విద్యా, ఆరోగ్యం,పేదరిక నిర్మూలనకు కావలసిన పథకాలను అభివృద్ధి చేసుకొనే వీలు కలిగింది పేదరిక నిర్మూలన మన తక్షణ కర్తవ్యం.

మన కర్తవ్యానికి మనం వాస్తవరూపానికి ఎలా తీసుకోవాలి . దీనికి ఒకే ఒక మార్గం మన కరెన్సీ విలువను పెంచడం తద్వారా పేదరికాన్ని మన మధ్య నుండి తరిమికొట్టి అభివృద్ధి పథంలో కొనసాగడం. ఏ మాయమంత్రము ద్వారా దీనిని సాధించలేము. సృజనాత్మకతను పెంచి కొత్త ఉద్యోగాలను సృష్టించి భావితరాలవారికిఅందించాలి. ఉద్యోగ అవకా శాలు సృష్టించి జీతభత్యాలను పెంచడం ద్వారా ప్రభుత్వానికి కావలసిన ధనాన్ని వారినుండి రాబట్టి పేదరిక నిర్మూలన కొరకు, విద్య మరియు ఆరోగ్యం కొరకు మరియు వ్యవసాయానికి కావలసిన నీటిపారుదల ప్రాజెక్టుల కొరకు ఉపయోగించాలి.

గడిచిన రెండు సంవత్సరాలుగా ఉన్నత విద్యకు కావలసిన సహకారానికి జె.ఎన్.టి.యు.కె. అందిస్తూ ఉంది. ఈ ప్రయత్నంలో తమవంతు కృషిని నిబద్ధతతో అందిస్తున్న నా తోటి సహొద్యోయులకు నేను అభినందను తెలుపు తున్నాను. శాఖోపశాఖలుగా విస్తరిస్తున్న యూనివర్సిటీ మా భాద్యతను మరింత పెంచింది. విలువలతో కూడిన విద్యను అందించుటకు మేము కంకణం కట్టుకున్నాము. జె.ఎన్.టి.యు.కె యూనివర్సిటీని ప్రపంచస్థాయి విశ్వవిద్యాలయంగా తీర్చిదిద్దుటకు నిరంతరంగా, నిస్వార్ధంగా కృషి చేస్తున్నామని చెప్పడంలో అతిశియోక్తిలేదు.

మేము మా విశ్వ విద్యాలయములో ప్రతీ విద్యార్ధి అభివృద్ధి చెందుటకు కావలసిన అంశాలపై దృష్టి పెట్టి ఉన్నాము. ఇంకా చాలా చెయ్యవలసి ఉన్నది. చాలా చేస్తాము. రాబోయే రోజులలో విద్యార్థులు పరిపూర్ణత సాధించుటకు తోడ్పడమే మా లక్ష్యం. ఈ లక్ష్య సాధనకు అనుగుణంగా విద్యార్ధులకు నైపుణ్యం పెంచుకొనుటకు కావలసిన ప్రత్యేక కార్యక్రమములను ప్రారంభించనున్నాము. గ్రామీణ ప్రాంతంలో మా విద్యార్ధులకు కావలసిన అవసరాలను తీర్చడానికి దృష్టి పెట్టాము. ఈ ఎనిమిది జిల్లాల కాలేజీలకు ప్రత్యేకంగా వెళ్ళి పరిస్థితులను పరిశీలిస్తున్నాము.

నన్ను కల్నల్ బిరుదుతో సత్కరించిన ఎన్.సి.సి వారికి మరియు భారత ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియ చేసుకుంటున్నాము. అన్ని స్కూల్సు మరియు కాలేజీలలో ఎన్.సి.సి విద్యార్థులను సేవాదృక్పథంతో చేర్చుకుంటుంది. దేశ వ్యాప్తంగా ఉన్న హైస్కూల్స్ మరియు కాలేజీల నుండి కేడెట్స్ ను ఎంపిక చేసుకుంటుంది. అలా ఎంపిక చేసుకోబడిన కేడెట్స్ కు ప్రాథమిక సైనిక శిక్షణ ఇస్తారు. దేశీయ రక్షణ లో వీరు పాలు పంచుకోపోయినా సైనిక ఉద్యోగాలలో వీరికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

ఎన్.సి.సి ఇండియాలో 1948 లో ప్రారంభించబడింది. ఇది 15 జులై 1948 నుండి తన కార్యక్రమాలు కొనసాగించింది. బ్రిటీష్ వారు 1942 లో ప్రారంభించిన యు.ఓ.టి.సి (యూనివర్సిటీ ఆఫిసర్స్ ట్రైనింగ్ క్రాప్స్) యొక్క నూతన రూపమే ది నేషనల్ కేడిట్ క్రాప్స్ (ఎన్.సి.సి).

రెండవ ప్రపంచయుద్ధ సమయంలో యు.ఓ.టి.సి బ్రిటీష్ వారి అంచనాలను అందుకోలేక పోయింది. దీని ఫలితంగా క్రొత్త పద్దతులను ప్రవేశపెట్టి యువకులకు శిక్షణ నిచ్చి శాంతి సమయములలో సమర్ధవంతంగా పనిచేసే విధంగా తీర్చిదిద్దబడింది. పండిట్ హెచ్. ఎన్.కుంజ్రూ ఆధ్వర్యంలో సభాసంఘం దేశవ్యాప్తంగా స్కూల్స్ మరియు కాలేజీలలో ఎన్.సి.సి ను స్థాపించి వలసిందిగా సూచనలు చేసింది. దాని ఫలితంగా 15 జులై 1948 నుండి ఎన్.సి.సి అమలులోకి వచ్చింది.

1965 మరియు 1971 లోల పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధాలలో ఎన్.సి.సి కేడెట్స్ తమవంతు పాత్రను పోషించారు. వారు సైనికులకు కావలసిన ఆయుధాలను సరఫరా చేయడమే కాకుండా శత్రు సైనికులను పసిగట్టే గస్తీ లో కూడా పని చేసారు. జాతీయ విపత్తులు సంభవించినపుడు, ట్రాఫిక్ కంట్రోల్ చేయుటకు కూడా సహయం చేశారు. ఎన్.సి.సి కేడెట్స్. పాకిస్తాన్‌తో యుద్దాల తర్వాత నాయకత్వ పటిమను పెంపోందించుకునే విధంగా ఎన్.సి.సి పాఠ్యాంశాలు తయారుచేయబడ్డాయి. మిలటరీ శిక్షణ కంటే సాంఘిక అవసరాలకు అనుగుణంగా వీరిని తీర్చిదిద్దే ప్రణాళికలను రూపోందించారు.

**ఎన్.సి.సి లక్ష్యాలు :**

1. ప్రతీ భారతీయ యువతలోను ధైర్యాన్ని నింపడం, నాయకత్వ లక్షణాలను పెంపోందించడం, వ్యక్తిత్వాన్ని నిలుపుకోవడం, సామాజిక స్పృహ కలిగించడం, నిస్వార్ధ గుణాన్ని పెంపోందించడం.
2. జాతీయ అవసరాలకు అనుగుణంగా యువతను తీర్చిదిద్దడం.
3. యువత భారతీయ మిలటరీ రంగంలో కొలువుతీరుటకు కావలసిన వాతావరణాన్ని కల్పించి వారు తమ భవితను దేశసేవకు అర్పించే విధంగా ప్రభావితం చేయడం.

మీరందరూ ఎన్.సి.సి.లో చేరి దేశానికి సేవలందించాలని ఆశిస్తున్నా....

...జైహింద్...